"నటకావతంస"

# స్థానం నరసింహారావు

## నట జీవన ప్రస్థానం



మొదలి నాగభూషణశర్మ

# కళాతపస్వి క్రియేషన్స్ ఇతర ప్రచురణలు




**జ్ఞాపకాలు**

తెలుగు సినీ నట గాయనీగాయకుల
అనుభవాల పుటలు, అంతరంగ మజిలీలు




**మా. గోఖలే రచనలు**

మాధవపెద్ది గోఖలే రచించిన
కథలు, వ్యాసాలు, రేడియో నాటిక




**నాన్న- నేను**

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి కుమారుడు
బుజ్జాయిగారి స్వగతం




**నాట్యాంబుజము - నాట్య అశోకము**

పురాణం సూరిశాస్త్రిగారు రచించిన
తొలినాటి తెలుగు నాటక విమర్శ

"నటకావతంస"

# స్థానం నరసింహారావు

## నట జీవన ప్రస్థానం

మొదలి నాగభూషణశర్మ

కళాతపస్వి క్రియేషన్స్
లలితా మహల్, 10/7ఎ, అన్నై సత్యనగర్ మెయిన్ రోడ్,
రామాపురం, చెన్నై-600 089.
ఫోన్స్ : 044-42613824, 09092836163.

"నటకావతంస" స్థానం నరసింహారావు - నట జీవన ప్రస్థానం

మొదలి నాగభూషణశర్మ

ప్రతులు : 1000

© సర్వ హక్కులు రచయితవి

మొదటి ప్రచురణ : **అక్టోబర్, 2013**

వెల :
**రూ. 200/- (సి.డి. ఉచితం)**

డి.టి.పి. : **కొమ్మూరి ప్రసాద్**

పుస్తక రూపకల్పన :
**క్రియేటివ్ లింక్స్**
1-8-725/ఏ/1, 103సి, బాలాజీ భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,
నల్లకుంట, హైదరాబాద్ - 500044.
ఫోన్స్ : 98485 06964, 98480 65658,

రచయిత చిరునామా:
**ప్రొ॥ మొదలి నాగభూషణ శర్మ**
1-8-702/32/39, పద్మ కాలనీ,
నల్లకుంట, హైదరాబాద్ - 500 044.
మొబైల్ : 9246103316. E-mail : modalisarma@rediffmail.com

ఈ పుస్తకం లభించే చోట్లు :
**విశాలాంధ్ర బుక్ హౌస్** (అన్ని పట్టణ శాఖల్లో)
**నవోదయ బుక్ హౌస్, కాచిగూడ, హైదరాబాద్-500027**
**ప్రజాశక్తి బుక్ హౌస్** (అన్ని పట్టణ శాఖల్లో)
**తెలుగు బుక్ హౌస్, కాచిగూడ, హైదరాబాద్-500027**
**కళాతపస్వి క్రియేషన్స్, చెన్నై.**

---

All rights reserved. No part of this publication & CD may be reproduced in any form or by any means without the prior permission of the writer and publisher.

# శ్రీ గురుభ్యోనమః



అది నా చిన్నతనం. అయిదారేళ్ళు కూడా లేవేమో! అప్పట్లో తెనాలి నాటక రంగస్థలం నట కళాకోవిదులతో దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న రోజులు. మా నాన్నగారు మల్లాది దేవేంద్రుడి గారిని కలవటానికి ప్రముఖ నటులు, నాటక కర్తలు ఎందరో నాజర్‌పేటలో మా ఇంటికి వస్తూ ఉండేవారు. అందులో ముఖ్యంగా ఒకరు నిండైన విగ్రహంతో, పెద్ద మీసకట్టుతో గంభీరముగా ఉండేవారు. ఆయన నన్ను పట్టుకొని 'పుచుకు', 'పుచుకు' ముద్దులు పెట్టేవారు. నేను 'ఛో' అని వదిలించుకొనే వాడిని. 'ఒరేయ్ దేవేంద్రుడూ! చూశావట్రా వీడికి ఎంత సిగ్గో !' అనేవాడు ఆయన. ఆయనే కీ॥శే॥ గోవిందరాజుల సుబ్బారావుగారు. మరొకరు చూడటానికి బక్కపల్చగా పొట్టిగా వున్నా ఆకర్షణీయమైన విగ్రహం/రూపం. ఆయనే శ్రీ స్థానం నరసింహారావుగారు. ముగ్గురూ ఏకవచనంలో సంబోధించుకొనే చిన్ననాటి మిత్రులు, తెనాలి రామవిలాస సభ సభ్యులు. ప్రత్యేకమైన అనుబంధం వాళ్ళ మధ్య ఉండేది. ఆ రోజుల్లో మా నాన్నగారితో పాటు నాటకాలకు వెళుతూ ఉండేవాడిని. ఒకసారి ప్రదర్శనకు ముందు, గ్రీన్ రూమ్ వైపు వెళ్ళాను. వేషధారణతో, సిద్ధమవుతున్న ఒక స్త్రీ. చీర కట్టుకోవడం పూర్తి కాలేదు. గాభరా పడి వెనుతిరిగాను. 'ఒరేయ్! నేనేరా! రా ఇటు' అని పిలుపు. చూస్తే స్థానం నర్శింహారావుగారు. ఇంట్లో నేను చూసిన ఆయనకీ అప్పుడున్న వేషానికి పోల్చలేని పరిస్థితి. ఎంత అందమైన స్త్రీ రూపము! మరచిపోకుండా నాలో ముద్ర పడిపోయింది. మరోసారి 'రోషనార' నాటకం పాత్రలో స్థానంగారు స్టేజి మీదికి ప్రవేశించడం, ఒక మూల నుంచి ఇంకొక మూలకి వయ్యారంగా అడుగులు వెయ్యడం, ధీమాగా తల ఎత్తి కంటి కనుబొమ్మను కదుపుతూ ఒకవైపు ప్రేక్షకులను చూడడంతో అశేషమైన చప్పట్లు. మళ్ళా రెండో వైపుకు నడచి మరోవైపు, ప్రేక్షకులవైపు ఇంకో చూపు. రింగుమనే హర్షధ్వానాలు అద్భుతంగా నా

హృదయంలో నిలిచిపోయినయి. తరువాత, తరువాత వీళ్ళు ఎంత గొప్ప నటులో నాకు పెద్ద అవుతూ ఉండగా అవగాహనలోకి వచ్చింది. అటువంటి మహనీయుల మీద నాకు గౌరవం, భక్తి, ఆరాధన ఏర్పడ్డాయి.

ఇప్పుడు ఈ పుస్తకం స్థానం నర్సింహారావుగారి మీద ఆచార్య మొదలి నాగభూషణశర్మగారు అద్భుతంగా వ్రాసి, రూపొందించి, మా కళాతపస్వి క్రియేషన్స్ ప్రచురణగా అవకాశం ఇవ్వటం నేను వరంగా భావిస్తున్నాను. స్థానంగారితో నాగభూషణశర్మ వారికి ఉన్న అనుబంధం, సహచర్యంవల్ల, శర్మగారికి నాటకరంగం పట్ల ఉన్న ఆరాధనవల్ల, మరొకరివల్ల కాని గ్రంథం ఇలా ఇప్పుడు వెలువడుతోంది. శ్రీ నాగభూషణశర్మగారికి మనస్ఫూర్తిగా నమస్సులు సమర్పిస్తూ ఆయన మరిన్ని సత్కృతులు 'నాటకరంగ చరిత్ర' గురించి గ్రంథస్తం చేయాలని, అవి మేము ప్రచురించాలని మా కోరిక, విన్నపం. స్థానం గారి మీద ఈ పుస్తకం ఎంతోమంది కళాభిమానులకు ఆసక్తి కలిగించి, ఉపయోగకరంగా ఉండగలదని విశ్వసిస్తున్నాను. ఇలాగే ఈ యజ్ఞంలో పాలుపంచుకొని, తన దగ్గర నిక్షిప్తమైన స్థానంవారి గ్రామఫోన్ రికార్డులను ఎంతో శ్రమతో డిజిటల్ ఫార్మాట్‌లోకి తెచ్చిన మధుసూదన శర్మగారికి, పుస్తక రూపకల్పన గావించిన చిరంజీవులు మాటూరి సూరిబాబు, తాళ్ల శ్రీకాంత్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకొనుచూ–

మీ

చెన్నై **మల్లాది సచ్చిదానందమూర్తి**

07.10.2013 కళాతపస్వి క్రియేషన్స్

# ముందుమాట

ఒక కళారంగంలో అనితరసాధ్యమైన విజయాలను సాధించిన కళాకారులందరూ తరువాతి తరాలవారికి మార్గదర్శకులే. అటువంటి ఉత్తమ కళావేత్త శ్రీ స్థానం నరసింహారావు. పురుషులే స్త్రీ వేషాలు వేసే రోజుల్లో రంగస్థలం మెట్టి విభిన్నమైన – ఒక్కొక్కప్పుడు పరస్పర విరుద్ధమయిన – పాత్రలను ధరించి, ధరించిన ప్రతి పాత్రలోను తనదైన ప్రత్యేకతను చూపించి ముప్ఫయి సంవత్సరాలపాటు లక్షలాదిమంది ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసిన ప్రతిభ ఆయనది. నటకావతంస, నటశేఖర, నాటకకళా ప్రపూర్ణ, పద్మశ్రీ వంటి బిరుదులు, పురస్కారాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. ఈ సత్కారాలకు, అశేష ఆంధ్రావని నీరాజనాలు పలకడానికి ముఖ్యమైన కారణాలు రెండు: ఒకటి తాను చేస్తున్న పనిలో నిమగ్నత, రెండు ఆ పనిమీద భక్తి ప్రపత్తులు. తన వృత్తి యెడ అంతటి గాఢమైన మమకారం. గురువులు చెప్పిన సూత్రాలను తన చిత్తవృత్తికి అనుగుణంగా మార్చుకొని మసలుకోవడం, ఏ పాత్ర చేస్తున్నా దాని పూర్వాపరాలను కూలంకషంగా అధ్యయనం చేయడం నటుని ప్రాథమికమైన అవసరాలుగా గుర్తించి పాత్రల కదలికలను, హొయలను, కోపాన్ని, తాపాన్ని – యిలా పాత్రోచిత భావ వైవిధ్యాన్ని మననం చేసుకొని అమలుపరచడం స్థానం నటజీవన విశిష్టత. నాటకరంగానికే జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడాయన.

ఆయన జీవితంలోని విభిన్న కోణాలను, ఆయన ధరించిన పాత్రల్లోని విశిష్టతను, ఆయన వ్యక్తిత్వగరిమను దిఙ్మాత్రంగా చూపడం ఈ లఘు గ్రంథ ధ్యేయం. ఇటువంటి మహామహులను – తెలుగు నాటకానికి సేవ చేసినవారిని – యిలా పరిచయం చేయాలన్న మా ఆశయానికి ఇది తొలిమెట్టు. ఈ ప్రయత్నాన్ని విజయవంతం చేయడానికి సారథ్యం వహిస్తున్న కళాతపస్వి క్రియేషన్స్ అధిపతి, ఆత్మీయులూ అయిన శ్రీ మల్లాది సచ్చిదానందమూర్తిగారికి ధన్యవాదాలు. పాత మట్టి రికార్డుల నుంచి అతి నేర్పుగా సి.డి.లలోకి తర్జుమా చేయడంలో దిట్టలైన జె.మధుసూదనశర్మగారికి నమస్సులు. మట్టిలో నుంచి మాణిక్యం తీయడంలో ఆయన సిద్ధహస్తులు. ఈ కృషిలో పాలు పంచుకుంటున్న మిత్రులు సూరిబాబు (ఉరఫ్ యం.యస్.సూర్యనారాయణ), శ్రీకాంత్‌లకు అభినందనలు.

ఈ పుస్తకం ఒకరకంగా స్థానంవారితో మా కుటుంబానికి ఉన్న ఆత్మీయతకు నిదర్శనం. ఆయన చూపిన ఆప్యాయతకు ఈ గ్రంథం చంద్రునికో నూలుపోగు.

**– మొదలి నాగభూషణశర్మ**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | తొలిరోజుల జీవిత విశేషాలు | 1 |
| 2. | 1920 ప్రాంతాలలో తెలుగు నాటకరంగ స్థితిగతులు | 11 |
| 3. | స్థానం వారి నాటకరంగ ప్రవేశం | 25 |
| 4. | స్థానం నాటక ప్రస్థానం : శ్రీరామవిలాస సభ | 39 |
| 5. | స్థానం నాటక ప్రస్థానం : ఇతర సమాజాలతో, నటులతో నాటకాలు | 66 |
| 6. | కళాప్రతిభకు నీరాజనాలు | 77 |
| 7. | రంగస్థలం నేర్పిన జీవిత పాఠాలు | 102 |
| 8. | నటనా వైదుష్యం | 112 |
| | అనుబంధాలు | 126 |

అనుబంధం 1 : శ్రీ స్థానం నరసింహారావు : బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రి

అనుబంధం 2 : పంచాదశాంధ్ర నాటక కళాపరిషత్తు అధ్యక్షోపన్యాసం: శ్రీ స్థానం నరసింహారావు

అనుబంధం 3 : స్థానంవారు స్వయంగా రచించి ఆయా నాటకాలలో పాడి, గ్రామఫోను రికార్డులిచ్చిన పాటలు, పద్యాలు

అనుబంధం 4 : స్థానం వారి జీవితంలో ముఖ్య ఘట్టాలు

అనుబంధం 5 : స్థానం వారు నటించిన పాత్రలు

# 1

# తొలిరోజుల జీవిత విశేషాలు

మూడున్నర దశాబ్దాలపాటు తన స్త్రీ పాత్రధారణలో వైవిధ్యభరితమైన పాత్రలను ధరించి ఆంధ్ర ప్రేక్షకలోకాన్ని సమ్మోహితులను చేసి, "నటకావతంస", "నటశేఖర", "ఆంధ్ర బాలగంధర్వ", "నాటక కళాప్రపూర్ణ" వంటి బిరుదుల్ని, భారత ప్రభుత్వంవారి "పద్మశ్రీ" పురస్కారంతోపాటు మరెన్నో గౌరవాలను పొందిన మహానటుడు స్థానం నరసింహారావు. నూట పదకొండు సంవత్సరాల క్రిందట 1902లో గుంటూరు జిల్లా బాపట్లలో ఒక పేద కుటుంబంలో జన్మించారాయన. ఆపద్ధర్మంగా నాటకాలలో పాత్రధారణ చేయడం ప్రారంభించి రెండేళ్లలోనే ఆనాడు ఆంధ్రదేశానికి "నాటక రాజధాని"గా ప్రసిద్ధి చెందిన తెనాలి పట్టణం చేరి, ఆంధ్రనాటకరంగ చరిత్రలో సమున్నతమైన స్థానాన్ని పొందిన శ్రీ రామ విలాససభ ప్రధాన సభ్యులలో ఒకడై, పాతికకుపైగా నాటకాలలో ప్రధాన భూమికలను ధరించి, వేలాది ప్రదర్శనలిచ్చి తనతోపాటు తన సహనటులకు, తన మాతృసంస్థకు గౌరవమర్యాదలను ఆర్జించి పెట్టిన ఉదాత్త నటశేఖరుడు స్థానం.

స్థానం నరసింహారావు స్త్రీ వేషాలు ధరించి రంగస్థలం మీద చూపిన శృంగారభావ విలాసాలు, చిలిపి నవ్వుల హొయలు, ఆయన ప్రతి పాత్రలోనూ సుప్రతిష్ఠితం చేసే శృంగార, వీర, కరుణ రసాల పరిపోషణ, జాలిలో నుంచి క్రౌర్యంలోకి, శృంగారంలో నుంచి కరుణలోకి అలవోకగా ఉరికే ఆయన అభినయ నైపుణ్యం ప్రేక్షకుల మనసుల్ని ఉర్రూతలూపి, లాలించి, కవ్వించి, పులకింపచేసింది. ఆయన నటనాచాతుర్యం బహుముఖాల విస్తరించిన వటవృక్షం వంటిది. ఆయన చిన్నప్పుడు నేర్చుకున్న చిత్రలేఖనా విన్యాసం, వారి దగ్గరా వీరి దగ్గరా వినికిడిగా పట్టుబడ్డ రాగలక్షణాలు, ప్రకృతిని, మానవప్రకృతిని, లోకప్రవృత్తిని పరిశీలించాలన్న ఆయన మానసోల్లాసం – ఇవి అన్నీ రంగరించి చిత్రకారుడి కుంచెలో నుంచి వెలువడిన విలాసమూర్తిగా ప్రత్యక్షం అయ్యేది ఆయన వేషం. ఆ క్షణం నుంచి మూడు నాలుగు గంటలపాటు తానధిష్ఠించిన నటక్షేత్రాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలేవాడాయన.

ఆ మూడు నాలుగు గంటలలోనే ఆయన నడక హంసలకు వయ్యారాలు నేర్పేది. ఆయన ఆగి ఆగి తెరలు తెరలుగా నవ్వే నవ్వు గువ్వపిట్టలకు కిలకిలారావాల సోయగాలు

చూపేది. ఆయన పాట మధుమాసపు కోయిలకు స్వరాల సరాగాలు కూర్చేది. ఇదంతా ఈనాడు కాల్పనిక భావనలా అనిపించవచ్చు. కాని ఆయనను ఆయన నటజీవితం చివరి రోజుల్లో నయినా రంగస్థలం మీద చూసే అదృష్టం కలిగిన మా తరం వారికి, మాకన్న ఎక్కువగా మా ముందుతరం వారికీ వారి జీవితాల్లో లభించిన మహద్భాగ్యం – స్థానాన్ని విభిన్న ప్రాతలలో రంగస్థలం మీద చూడగలగడం.

కట్టు బొట్టు తీర్చడం దగ్గర నుంచి కురులు ముడవడం దాకా తన పాత్రను తీర్చిదిద్దుకోవడంలో స్థానంవారు చూపించే జాగ్రత్త, హావభావాలని, అంగచలనాలని తూచి తూచి వాడడంలో ఆయన కనబరిచే నేర్పరితనం, సమకాలీన నటులందరిలో ఆయనను "నటకావతంసుణ్ణి" చేశాయి. వేసిన పాత్రలా! అన్నీ నటగరిమకు గీటురాళ్లు!! వేస్తున్నది స్త్రీ పాత్రలు. వేస్తున్నవాడు పురుష పాత్రధారి. ఈ ఊగిసలాటల మధ్య ఆయన సమర్థవంతంగా నిర్వహించిన ప్రతి పాత్రా ఆయన ప్రతిభకు అద్దం పట్టింది.

ప్రేమ–ప్రతీకారాల మధ్య ఊగిసలాడే రోషనారగా, నిరాదరించిన ప్రియుడి మీద కార్పణ్యం పెంచుకున్న చిత్రాంగిగా, భర్త తాను గీచిన గీటు దాటడని సపత్నుల ముందు గర్వోన్నతిని చూపి చివరకు వారినే ప్రాధేయపడే అభిమానవతి సత్యభామగా, తన వ్యంగ్య, హాస్య చతురోక్తుల్ని ఎదుటివారిని నిర్వీర్యం చేసే వాడి బాణాలుగా ప్రయోగించి, నవ్వుల ప్రతిధ్వనుల్లో పరిసరాలను కూడా జ్వాజ్వల్యమానం చేసిన మధురవాణిగా, శృంగార, శోకరసైకమూర్తి శకుంతలగా – ఇలా ఎన్నో ఎన్నో పాత్రలను తనదైన ముద్రతో అజరామరం చేసి అమరుడైనాడు స్థానం.

నటుడుగా ఆయన అధిరోహించని అభినయ శిఖరం లేదు. దానికి గుర్తింపే ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలూ ఇచ్చిన బిరుదులు, చేసిన సన్మానాలు, సహనటుల ప్రేమాభిమానాలు, అన్నిటినీ మించి లక్షలాది ప్రేక్షకుల నీరాజనాలు! స్థానంవారి జీవితం వడ్డించిన విస్తరి కాదు. ఆంధ్రదేశంలో ఒక గ్రామంలో సామాన్య కుటుంబంలో పుట్టి, చిన్నతనంలో ఎటువంటి భవిష్యదభివృద్ధి సూచకాలు లేని మామూలు జీవితం గడిపిన స్థానం అనితరసాధ్యంగా కళోత్తుంగ శిఖరాలు అధిరోహించడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి? ఇదీ ఆయన నటజీవితం నుంచి ఈనాటి నటలోకం నేర్చుకోవలసిన పాఠం. తాను ఎన్నుకొన్న వృత్తిమీద గౌరవాభిమానాలు, అందులో రాణించాలన్న ఆరాటం, అందుకు పడిన శ్రమ, లోకవృత్త పరిశీలన, దీక్ష, ఏకాగ్రత – ఇవీ ఆయనకు నటలోకంలో ఎనలేని కీర్తి ప్రతిష్టల నార్జించి పెట్టాయి.

స్థానం పెద్దగా చదువుకోలేదు. తొమ్మిదో తరగతితో చదువు ఆపి, కుటుంబ పోషణ కోసం ట్రెయినింగ్‌లో చేరాడు. సంప్రదాయ పద్ధతిలో పంచ కావ్యాలు, భారత

భాగవత పురాణాలు చదివినవాడు కాదు. ఇటువంటి సామాన్య జీవన నేపథ్యం నుంచి నటుడుగా – ఆ రంగంలో కూడా ఏవిధమైన శిక్షణ లేకుండా ఎదిగిన స్థానం యువనటులకు ఎలా మార్గదర్శి కాగలడు? పాఠశాల నుంచి పురాణాల నుంచి నేర్చుకోవడానికి బదులు జీవితం నుంచి పాఠాలు నేర్చుకున్నాడు స్థానం. ఆయన గురువుగారు త్రిపురారిభట్ల వీరరాఘవస్వామి గారు చెప్పినట్లు – "విద్యాభ్యాసము వల్ల అలవడు సంస్కృతి కన్న లోకములోని వివిధ సన్నివేశముల అనుభవమువల్ల అలవడు సంస్కృతి ఉత్కృష్టమయినది. అట్టి సంస్కృతిని సంపాదించుకొని మాధవపెద్ది, స్థానం గార్లు దేశదేశములందు తమ నాట్యకౌశలమును ప్రదర్శించి, యశస్సును, బిరుదములను, బహూకృతులను గడించి ఆంధ్ర నాటక ప్రతిభను వేనోళ్ల చాటినారు"[1].

స్థానంవారి తొలిరోజుల జీవితం, ఆ జీవితంలో అడుగడుగునా తాను అనుభవించిన నిరంతర సంఘర్షణలో నుంచి ఆయన ఒక గొప్ప కళాకారుడుగా నిలదొక్కుకోవడం, వేలాదిమందిని అలరింపచేయడం, దానికి ఫలితంగా నాటకాభిమానుల ప్రేమాస్పదాలను పొందడం – ఇవీ ఆయన జీవితం మనకు చెప్పే పాఠాలు. అందుకే ఈనాటి నటలోకానికి ఆయన జీవితం ఒక పాఠ్యగ్రంథం!

## బాల్యం, విద్యాభ్యాసం

స్థానం నరసింహారావు గారు శుభకృతు నామ సంవత్సరం భాద్రపద మాస బహుళ ఏకాదశికి సరిఅయిన 1902 వ సంవత్సరం సెప్టెంబరు 23వ తేదీన గుంటూరు జిల్లాలోని బాపట్ల అనే తాలుకా గ్రామంలో జన్మించారు. బాపట్లలో భావనారాయణ స్వామివారి దేవాలయానికి రాష్ట్రంలోనే పెద్దపేరు. ఆ దేవాలయ గోపురం ముందు నుంచి దక్షిణంగా నాలుగు మైళ్లలో సముద్రం ఉంది. ఆ రోడ్డు మీద ఉండేది స్థానం పుట్టిన తాతతండ్రుల నాటి తాటి ఆకుల ఇల్లు. తండ్రిగారి హయాంలో ఆ యిల్లును తండ్రిగారి అన్నదమ్ములు అమ్మివేసి దేవాలయానికి ఉత్తరం వైపుగా తమకు సంక్రమించిన స్థలాన్ని సమంగా పంచుకున్నారు. అక్కడ స్థానం తండ్రి గారు ఇల్లు కట్టుకున్నారు. ఆ పెంకుటింటిని మార్చి స్థానం 1929లో డాబా వేసుకున్నారు. దాని మీద యిప్పటికీ ఆయన పేరు ఉంది.

స్థానంవారి తల్లి ఆదెమ్మ. తండ్రి హనుమంతరావు. బాపట్ల మునసబుకోర్టులో చిన్న ఉద్యోగి. ఆయన స్థానం 16వ యేటనే మరణించారు. తల్లిగారు ఆ తరువాత 50 ఏళ్ళకు 1968లో చనిపోయింది. స్థానాన్ని అల్లారుముద్దుగా పెంచుకున్నదా తల్లి.



**బాపట్లలో స్థానం వారున్న ఇల్లు**

వారికి అయిదుగురు సంతానం. అందరిలోను పెద్దవాడు స్థానం. తండ్రి మరణించాక స్థానం మేనమామ, ఆ తరువాత మామగారు అయిన కామరాజు వెంకట నారాయణగారి అజమాయిషీలో పెరిగాడు. ఆయన కుమార్తె హనుమాయమ్మ స్థానం వారి భార్య. వారికి ఒక్కతే కుమార్తె, పేరు సావిత్రి. ఆమెను నేలకంటి వెంకట రమణమూర్తికిచ్చి వివాహం చేశారు.

స్థానం వారిది సామాన్యమైన కుటుంబం. అందరు మధ్యతరగతి పిల్లల మాదిరిగానే ఆయన కూడా తన తండ్రి చెప్పినట్లుగా బాపట్ల బోర్డు హైస్కూలులో చేరాడు. కాని తొమ్మిదవ తరగతితో చదువు ఆపవలసి వచ్చింది, తండ్రి అకాల మరణంతో. ఏదోఒక ఉద్యోగం చేయవలసిన అగత్యం ఏర్పడ్డది. ఆ రోజులలో మెట్రిక్ చదవకపోయినా టీచర్ ట్రెయినింగ్ అయి చిన్న క్లాసులకు పాఠాలు చెప్పే వెసులుబాటు ఉండేది. స్థానం ఆ ట్రెయినింగ్ స్కూలులో చేరాడు.

చిన్నప్పటి నుంచీ స్థానానికి తమ ఊరి భావనారాయణ స్వామి గుడిలో స్నేహితులతో కలిసి సాయంకాలాలు భజనల్లో పాల్గొనడం అలవాటయింది. నలుగురితో కలిసి పాడడం కాక, తాను పాడితే మిగిలిన వాళ్లు తనతో పాడాలని ఆయనకు చాలా తపనగా ఉండేది. అందుకోసం ఊరి బయటకు పోయి ఆ పాటలు బిగ్గరగా పాడుకొనేవాడు. దీనికితోడు ఆవూళ్లో ఉన్న వయోలిన్ విద్వాంసుడు నోరి వెంకటేశ్వర్లు గారు తన సహపాఠి నోరి నాగభూషణంగారి తండ్రిగారు కావడంతో ఆ చనువుతో వారి ఇంటికి తరుచు వెడతూ ఆయన దగ్గర నుంచి కొన్ని రాగాల అనుపానులు గ్రహించి వాటిని తన సాయం భజనలలో పాడేవాడు. ఒకనాడు వారి భజన మందిరానికి సీతారాం బావాజీ అనే సాధువొకాయన వచ్చాడు. ఆయన చేతితో ఏక్‌తారా మీటుతూ పాడేవాడు. భజన బృందంలోని పిల్లలు కొందరు దానిని మీటుతూ తామూ పాడే



**అల్లుడు నేలకంటి వెంకటరమణమూర్తి, స్థానం, భార్య హనుమాయమ్మ, కుమార్తె సావిత్రి, వారి పిల్లలు**

ప్రయత్నం చేశారు. ఆయన గుక్క చాలాసేపు నిలుపుతూ పాడేవాడు. అది స్థానానికి చేత కాలేదు. ఆ బావాజీ నవ్వాడు. అలా గుక్క నిలిపి పాడాలంటే ఏం చెయ్యాలని అడిగాడు స్థానం. పద్మాసనం వేసుకుని వేలుతో తన ముక్కు ఒక రంధ్రాన్ని మూసి రెండో రంధ్రం నుంచి గాలి మెల్లగా పీల్చి బిగపట్టమన్నాడు. అలా ప్రయత్నించగా ప్రయత్నించగా ఆపకుండా ఒక నిముషం వరకు ఊపిరి బిగపట్టి ఉంచగలిగాడు స్థానం. చాలాసేపు గుక్క నిలపడానికి ఆ బావాజీ మరో ముఖ్యమైన చిట్కా కూడా చెప్పాడు. గుక్కపట్టి ఆ గాలిని గాత్ర శబ్దంతోపాటు నింపాదిగా వొదులుతూ "ఆ" అనే ఆలాపన శబ్దాన్ని సాధ్యమైనంత కాలం పొడిగించడం అలవాటు చేసుకోమన్నాడు. అలా కొన్నేళ్లు అభ్యాసం చేశాడు స్థానం. అది కూడా తరువాతి రోజుల్లో స్థానం నట జీవితానికి ఎంతగానో ఉపకరించింది.

స్థానం వారి మేనమామ కామరాజు వెంకట నారాయణగారు బాపట్ల ప్లీడరు గుమాస్తాల నాటక సంఘంలో సభ్యుడు. ఆ సమాజం వారు నాటకాలు వేస్తూ ఉండేవారు. స్థానం వారు రిహార్సలు చేసుకొనే గదికి వెళ్లి వచ్చీరాని పద్ధతిలో హార్మోనియం వాయిస్తూ పాడుకొనేవాడు. అసలు నటులు వచ్చినప్పుడు పక్కనే కూర్చొని వారు పాడే పద్యాలు

పాటలు శ్రద్ధగా వినేవాడు. ఈ విధంగా అబ్బిన రాగజ్ఞానం వల్ల భజన కాలక్షేపంలో ఒక గుర్తింపు లభించడమేకాక, అది ఉత్తరోత్రా ఆయన నటజీవితానికి దోహదకారి అయింది.

ఈ బోర్డు హైస్కూలు రోజుల్లోనే స్థానం నేర్చుకున్న మరో లలితకళ చిత్రలేఖనం. అప్పుడు బోర్డు హైస్కూలులో డ్రాయింగ్ మాస్టరుగా బండారు రామస్వామిగారు పని చేస్తున్నారు. రామస్వామిగారు గుంటూరు వారు. అక్కడి సెకండ్ కంపెనీలో ప్రధాన నటుడిగా ఉండి అప్పటికే మూన్ థియేటర్ అనే నాటక సమాజాన్ని నడిపేవారు. ఆయన క్లాసులంటే స్థానానికి చాలా యిష్టంగా ఉండేది. ఆ యిష్టమే చిత్రలేఖన మంటే కూడా ఇష్టాన్ని కలగ చేసింది. ముందు భజన మందిర అలంకరణలతో ప్రారంభమైన ఈ కళ, రాను రాను రవివర్మ బొమ్మలను అనుకరిస్తూ స్వయంగా బొమ్మలు గీయడం వరకు ఎదిగింది. మూడవ ఫారంలో ఉండగా బోర్డు స్కూలు "కారొనేషన్ డే" కి జరిగిన చిత్రలేఖనం పోటీల్లో ఆనంద గజపతి మహారాజు గారి చిత్రాన్ని గీసి ఒక బహుమానాన్ని కూడా పొందాడు. చిత్రలేఖనానికి అవసరమైన ప్రాథమిక అవసరాలను గ్రహించిన స్థానం తరువాతి రోజుల్లో తన నటజీవితానికి అది ఏవిధంగా ఉపయోగపడ్డదో తరుచు వివరించేవాడు. "ఈ చిత్రకళానుభవం నా నాటకరంగ జీవితంలోని వివిధ వేషధారణలకు ఎంతగానో ఉపకరించింది. ముఖమునకు పూసుకొనే రంగుల భేదంలోగాని, పాత్రాను గుణ్యమైన వస్తు, దుస్తుల సేకరణలోగాని, వాటిని అలంకరించుకోవడంలోగాని మరొకరి మీద ఆధారపడనీయకుండా నన్నెంతో ప్రోత్సాహ పఱచింది. అది నా స్త్రీ వేషధారణకు ఎంతో మెరుగు పెట్టింది"[2]. మరోసారి తన వేషధారణ గురించి స్థానం యిలా చెప్పాడు: "పాత్రానుగుణ్యమైన నా రూపకల్పనకు నా చిత్ర రచనానుభవం ఎంతైనా ఉపకరించిందని పలుమార్లు చెప్పడానికి ఉత్సాహపడుతూ ఉంటాను"[3].

ఒకనాడు తన మేనమామను కూర్చోబెట్టి రెండు గంటలలో ఆయన బొమ్మ గీయడం వల్లనే ఆయన సంతోషించి ఆయన కూతురును తనకిచ్చి పెళ్లి చేశాడని స్థానం అనుకొనేవాడు.

బోర్డు స్కూలు చదువు, గుళ్లో సాయంకాలం భజనలలో పాల్గొనడం, వీలున్నప్పుడల్లా బొమ్మలు గీసుకోవడం – ఇవీ స్థానం రోజువారీ వ్యాపకాలు, ఆయనకు 18 సంవత్సరాలు వచ్చేదాకా. అడపా దడపా గుడి ఉత్సవాలలో వేసే బొమ్మలాటలని చూడడం, బుర్రకథలు వినడం, సంవత్సరానికొక్కసారి గుళ్లో వేసే కూచిపూడి యక్షగానాలు, భామాకలాపాలు చూడడం వగైరాలుండేవి. అప్పుడప్పుడూ ఊళ్లో ఉన్న

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sthanam+Narasimharao+Nata +Jeevana+Prasthanam**

* * *